రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లో మంగళవారం గ్రామగ్రామాన స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. - సాక్షి నెట్‌వర్క్


బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు


నకిరేకల్ : జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


కనగల్ : జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కరీంపాష


మునుగోడు : జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి


నల్లగొండ సాక్షి యూనిట్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న బీఎం


కట్టంగూర్ : జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్


నార్కట్‌పల్లి : వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ


తిప్పర్తిలో ప్రతిజ్ఞ చేస్తున్న జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి


కేతేపల్లి : జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్


నకిరేకల్ : జాతీయ జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం



చండూరు : మున్సిపల్ కార్యాలయంలో..


మర్రిగూడ : ఎంపీడీఓ కార్యాలయంలో..


చిట్యాల : జాతీయ జెండాకు వందనం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి


జిల్లా గ్రంథాలయంలో ..


శాలిగౌరారం : తహసీల్దార్ కార్యాలయం వద్ద..


తిప్పర్తి విద్యుత్ శాఖ కార్యాలయంలో..


నల్లగొండ : వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు


నల్లగొండ : జెండాకు వందనం చేస్తున్న జెడ్పీ చైర్మన్, ఉద్యోగులు


నల్లగొండ రూరల్ : బెటాలియన్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న కమాండెంట్ సత్య శ్రీనివాస్



నల్లగొండ టూటౌన్ : మున్సిపాలిటీ కార్యాలయంలో..


వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు


నల్లగొండ : పెన్షనర్ల భవన్‌లో..


నల్లగొండ : టీఎన్‌జీఓ భవన్‌లో..


జెండాకు వందనం చేస్తున్న ఎస్పీ అపూర్వరావు


కోర్టులో జెండాకు వందనం చేస్తున్న జిల్లా జడ్జి

క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందిస్తున్న ప్రతినిధులు

నకిరేకల్ : పట్టణానికి చెందిన ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు కందికంటి అంజయ్య కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. అంజయ్యను ఆదుకునేందుకు మంగళవారం ఎంఈఎఫ్ జిల్లా కమిటీ తరఫున మానవతా దృక్పథంతో రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కృష్ణయ్య, రాష్ట్ర ప్రతినిధులు మల్లెపాక వెంకన్న, లంకపల్లి నగేష్, మామిడి సైదులు, తీగల అంజయ్య, నరసయ్య, లింగయ్య పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ


గొర్రెలు అందజేస్తున్న జెడ్పీటీసీ వెంకటేశం

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ మండల కేంద్రంలో గొర్రెల పెంపకందారుల సహకార సంఘం సభ్యులకు 24 యూనిట్ల గొర్రెలను మంగళవారం చండూరు జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇడం రోజా, ఎంపీటీసీలు అవ్వారి గీతాశ్రీనివాస్, నల్లవెల్లి స్వామియాదవ్, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఇడం కైలాసం, బండారు చంద్రయ్య, శంకర్, చిలుకూరి అంజయ్య, రమేష్‌యాదవ్, రాజుయాదవ్, కృష్ణయ్య, వెంకటేష్, చంద్రయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

రెండో ఏఎన్‌ఎంల సమ్మె నోటీసు


సమ్మె నోటీసు అందిస్తున్న ఏఎన్‌ఎంలు

కేతేపల్లి : తమకు ప్రభుత్వం ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ రెండో ఏఎన్‌ఎంలు మంగళవారం కేతేపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి అర్చనకు సమ్మె నోటీసు అందజేశారు. సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 16 నుంచి విధులను బహిష్కరించి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో రెండో ఏఎన్‌ఎంలు బి.హారిత, జయంతి, సుశీల, సువర్ణ, సత్తమ్మ, ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్య్ర సమరయోధులకు ఘన సన్మానం


పాపిరెడ్డి దంపతులను సన్మానిస్తున్న నాయకులు

మునుగోడు: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ జాతీయ కమిటీ పిలుపు మేరకు మంగళవారం మునుగోడు బీజేపీ క్యాంపు కార్యాలయంలో పలువురు స్వాతంత్య్ర సమరయోధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, మండల అధ్యక్షుడు తాటికొండ సైదులు, వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, పందుల భాస్కర్, బొడిగే అశోక్ గౌడ్, పాలకూరి యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు ..

నకిరేకల్ : మండలంలోని పాలెం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలను శుభ్రం చేస్తున్న పంచాయతీ కార్మికులను సన్మానించారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం వంటల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయుడు తాటిపాముల నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ..


విద్యార్థిని సన్మానిస్తున్న జెడ్పీటీసీ బలరాములు

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2022–23 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు గణిత ఉపాధ్యాయుడు పులిజాల శేషగిరిరావు జ్ఞాపకార్థం అదే పాఠశాలకు చెందిన 2000–21 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ప్రోత్సాహకాలు అందజేశారు. జెడ్పీటీసీ తరాల బలరాములు ఉత్తమ ప్రతిభ కనబరిచిన కై రంకొండ శివానికి రూ.10వేలు, తేజశ్రీకి రూ.5వేలు చొప్పున నగదు ప్రశంసాపత్రాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఆర్ జ్యోతి, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, ఎంపీటీసీ పాలడుగు హరికృష్ణ, ఎస్‌ఎంసీ చైర్మన్ పెద్ది జయమ్మ, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, అంతటి శ్రీను, పోగుల యాదగిరి, ఉపాధ్యాయులు ఉన్నారు.

నేడు చేనేత ఆత్మీయ సమ్మేళనం

చండూరు : మున్సిపాలిటీ పరిధిలోని భారతి చంద్ర గార్డెన్‌లో బుధవారం చేనేత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు తిరందాసు శ్రీను తెలిపారు. పరిరక్షణ సమితికి సంబంధించి సభ్యత్వ నమోదు జరుగుతున్నందున కార్మికులు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను వెంట తెచ్చుకోవాలని సూచించారు. సమావేశంలో మార్కండేయ ఆలయ అధ్యక్షుడు రావిరాల నగేష్, కార్మిక సంఘం కోశాధికారి రావిరాల ఓంకారం, చిట్టిపోలు మహేష్, చెరుపల్లి కృష్ణ, రావిరాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు అందజేత

మర్రిగూడ : మేటిచందాపురం పరిధిలోగల ఇందుర్తి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు విద్యావలంటీర్లకు ఎన్‌ఆర్‌ఐ కుంభం శ్రీనివాస్‌రెడ్డి ఒక్కొరికి రూ.5వేల చొప్పున ఆరు నెలలకు సంబంధించిన రూ.60వేల జీతాన్ని ఆయన తండ్రి నర్సింహారెడ్డి ద్వారా అందజేశారు. అదేవిధంగా రాంరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బేత వెంకటేష్ నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగిలి లక్ష్మీప్రసన్నరవి, ఎంపీటీసీ ఊరిపక్క సరితనగేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ మండల అధ్యక్షుడిగా గ్యార వెంకటేష్

మర్రిగూడ : మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన గ్యార వెంకటేష్ బహుజన్ సమాజ్‌పార్టీ మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు గండు నాగేంద్రబాబు, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆందోజు శంకరాచార్యు మంగళవారం మునుగోడులో వెంకటేష్‌కు నియామకపత్రం అందజేశారు.

బీజేపీ నాయకుల తిరంగా యాత్ర ర్యాలీ

నల్లగొండ టూటౌన్ : ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మంగళవారం బీజేపీ నాయకులు జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయం నుంచి పెద్ద గడియారం సెంటర్ వరకు తిరంగా యాత్ర ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత గోలి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, దాసోజు యాదగిరాచారి, చింతా ముత్యాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ పనులకు శంకుస్థాపన

రామగిరి(నల్లగొండ) : తిప్పర్తి గ్రామ పంచాయతీలో వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులకు బీఆర్‌ఎస్ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెడ్పీ నిధుల నుంచి రూ.5 లక్షలతో వాటర్ ప్లాంట్, రూ. 5 లక్షతో ప్లాంట్ గది నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మిలింగారావు, సర్పంచ్ రొట్టెల రమేష్, జాకటి మోష, కిన్నెర అంజి, నాగరాజు, సోమరాజు, గిరి పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం


మాట్లాడుతున్న దైద రవీందర్

కేతేపల్లి : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ నేత దైద రవీందర్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం కేతేపల్లిలో నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ జి.రవీందర్‌రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ.యూసుఫ్‌జానీ, అంజన్‌యాదవ్, ఎస్.మంగమ్మ, బయ్య ముత్తయ్య, చిన్నప్ప, ఆనంద్ పాల్గొన్నారు.


శ్రీకాంతాచారి జయంతిని అధికారికంగా నిర్వహించాలి

నల్లగొండ టౌన్ : తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతాచారి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మ విజ్ఞప్తి చేశారు. మంగళవారం శ్రీకాంతాచారి 37వ జయంతి సందర్భంగా గడియారం సెంటర్‌లోని శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పర్వతం అశోక్, కాసోజు శంకరాచారి, విజయ్ రాజు, బ్రహ్మచారి, రమణయ్య, లక్ష్మణ్, కృష్ణ పాల్గొన్నారు.


పూలమాల వేస్తున్న శంకరమ్మ

ఆడబిడ్డలకు అండగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం

మునుగోడు : రాష్ట్రంలోని పేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని 205 మందికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను మంగళవారం మునుగోడులోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆడబిడ్డలకు అండగా నిలవలేదని అన్నారు. సీఎం కేసీఆర్ పదవీ బాధ్యతలు చేపట్టిన నాటినుంచి మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు, చండూరు, మర్రిగూడ ఎంపీపీలు కర్నాటి స్వామి, పల్లె కళ్యాణి, మెండు మోహన్‌రెడ్డి, చండూరు, నారాయణపురం జెడ్పీటీసీలు కర్నాటి వెంకటేష్, వీరమళ్ల భానుమతివెంకటేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

'ఎంపీపీగా కొనసాగే నైతిక హక్కు లేదు'

చండూరు : చండూరు ఎంపీపీగా కొనసాగే నైతిక హక్కు, అర్హత పల్లె కళ్యాణికి లేదని, ఎంపీటీసీలతో బల నిరూపణ చేసుకోలేక కోర్టును ఆశ్రయించిందని కొండాపురం ఎంపీటీసీ యాదయ్య అన్నారు. 9 మంది ఎంపీటీసీలతో మంగళవారం ఆర్డీఓను కలిసిన అనంతరం ఆయన మాట్లాడారు. నాలుగు సంత్సరాల కాలంలో ఎంపీపీగా చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు పల్లె వెంకన్న, గొరిగె సత్తయ్య, అవ్వారి గీత, చెరుపల్లి భాస్కర్, తిప్పర్తి లక్ష్మమ్మ, పల్లె వెంకన్న, పెందోటి వెంకటమ్మ, కావలి మంగమ్మ, వనజ పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు

నల్లగొండ క్రైం : పోలీసులపై టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదని నల్లగొండ జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధులు నిర్వహిస్తున్న పోలీసులను గుడ్డలు ఊడదీసి కొడతం, డైరీలో పేర్లు రాసుకున్నాం అని మాట్లాడడం దురదృష్టకరమన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు పోలీసుల ఆత్మస్థైర్యం దెబ్బతినేవిధంగా ఉన్నాయని అసోసియేషన్ నాయకులు జయరాజ్, సోమయ్య అన్నారు.

మునుగోడులో ముగ్గురికి అవార్డులు

మునుగోడు : సాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మునుగోడు మండలానికి చెందిన ముగ్గురికి ఉత్తమ అవార్డులు దక్కాయి. మునుగోడు డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.నరేష్, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ నాతాల వెంకటరమణరెడ్డి, పులిపలుపుల క్లస్టర్ ఏఈఓ ఎం. నర్సింహ అవార్డులు అందుకున్నారు. నల్లగొండలో జరిగిన వేడుకల్లో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చేతుల మీదుగా వీరు అవార్డులు అందుకున్నారు.

సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

శాలిగౌరారం : ఈ నెల 20న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరుగనున్న సీఎం కేసీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న కోరారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంపీపీ గంట లక్ష్మమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తేజస్వీ, వైస్‌చైర్మన్ గుజిలాల్ శేఖర్‌బాబు, సింగిల్‌విండో చైర్మన్ తాళ్ళూరి మురళి, వైస్ చైర్మన్ చామల మహేందర్ రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ గుండా శ్రీనివాసులు, జిల్లా రైతుబంధు సభ్యులు జేరిపోతుల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆర్థిక అభివృద్ధే పీఏసీఎస్ లక్ష్యం

మునుగోడు : రైతులకు అవసరమైన ఎరువులతోపాటు పంటల పెట్టుబడికి రుణం అందించి వారిని ఆర్థికంగా అభివృద్ధి పరచడమే పీఏసీఎస్ ప్రధాన లక్ష్యమని డీసీసీబీ డైరెక్టర్, మునుగోడు పీఏసీఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం పీఏసీఎస్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది వానాకాలం సీజన్‌లో 32 మంది రైతులకు రూ.50 లక్షల రుణాలు అందించామని, ఇంకా రూ. 25 లక్షల నగదు నిల్వ ఉన్నాయన్నారు. గత యాసంగి సీజన్‌లో పీఏసీఎస్ కేంద్రాల ద్వారా 86వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయగా దాని ద్వారా రూ. 26 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. అంతేకాకుండా రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సీఈఓ సుఖేందర్ గౌడ్, డైరెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

నూతన జీపీలు ఏర్పాటయ్యేనా !

- కనగల్ మండలంలో పలు ఆవాస గ్రామాల ప్రజల డిమాండ్
- ప్రజాప్రతినిధులకు విన్నపాలు

కనగల్ : మండల కేంద్రంలోని కనగల్ ఎక్స్‌రోడ్డును నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. 1000 ఓట్లు, 2000 జనాభా ఉన్న ఎక్స్‌రోడ్డును నూతన జీపీగా ఏర్పాటు చేసేందుకు అన్ని అర్హతలు ఉన్నా పాలకులు, అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతన జీపీ ఏర్పాటు చేయాలని ఇటీవల ఎక్స్‌రోడ్డు ప్రజలు నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి వద్దకు వెళ్లి విన్నవించుకున్నారు.

కనగల్‌కు వెళ్లాలంటే రెండున్నర కిలోమీటర్లు

కనగల్ ఎక్స్ రోడ్డు నుంచి కనగల్ గ్రామానికి చేరుకోవాలంటే రెండున్నర కిలో మీటర్ల మేర వెళ్లాల్సి వస్తోందని ప్రజలు పేర్కొంటున్నారు. రేషన్ దుకాణం, పశు వైద్యశాల, పీహెచ్‌సీ భవనం, అంగన్‌వాడీ కేంద్రం, వైకుంఠధామం, క్రీడా ప్రాంగణం, ప్రభుత్వ పాఠశాలలు అన్ని కనగల్ గ్రామంలోనే ఉన్నట్లు పేర్కొంటున్నారు.

మరికొన్ని ఆవాసాలు..

కనగల్ ఎక్స్‌రోడ్డుతోపాటు బొమ్మెపల్లి, తంగెళ్ల వారిగూడెం, హైదలాపురం, కేబీ తండా, లింగాల గూడెం గ్రామాలను నూతన జీపీలుగా చేయాలని గ్రామస్తులు అధికారులకు దరఖాస్తులు చేసుకున్నారు. ఇటీవలే మదనాపురం గ్రామాన్ని నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటుచేయాలని ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామస్తులు దరఖాస్తు అందించారు.


కనగల్ ఎక్స్‌రోడ్డు

ఎక్స్‌రోడ్డును జీపీగా చేయాలి



కనగల్ ఎక్స్‌రోడ్డును నూతన జీపీగా ఏర్పాటు చేయాలి. ఎక్స్‌రోడ్డు నుంచి కనగల్‌కు వెళ్లాలంటే రెండున్నర కిలోమీటర్ల మేర ప్రయాణం చేయాల్సి వస్తుంది. రేషన్, పాఠశాల, వైద్యం కోసం వెళ్లాలంటే చాలా దూరం ప్రయాణించాల్సి వస్తోంది. -ఎండీ అక్రం, కనగల్